క్లుప్తంగా

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి



శ్రీనివాస్‌నాయుడికి స్వాగతం పలుకుతున్న వివాహ మధ్యవర్తుల సంక్షేమ సంఘ నేతలు

నిడదవోలు: గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు మరోసారి మద్దతు పలకాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్‌నాయుడు కోరారు. అభ్యుదయ ఆంధ్ర రాష్ట్ర వివాహ మధ్యవర్తుల సంక్షేమ సంఘ ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం పట్టణంలోని కాపు కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ వివాహ మధ్యవర్తుల సంక్షేమ సంఘానికి అన్ని విధాలుగా తాను తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, ఆ సంఘాధ్యక్షుడు కాకులపాటి శ్రీను, కార్యదర్శి గుమ్మడి రాంబాబు, ఉపాధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్



సమిశ్రగూడెంలో ఓటు వేసిన పీవోలు, ఏపీలు

నిడదవోలు: సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వర్తించే పీవోలు, ఏపీవోలు, ఇతర పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్. వెంకటరమణ నాయక్ తెలిపారు. మండలంలోని సమిశ్రగూడెంలోని వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ముందుగా పోలింగ్ విధులపై పీవో, ఏపీఓల రెండో దఫా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి పోస్టల్ బ్యాలెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ పోలింగ్ సమయంలో పోలింగు సిబ్బందితో కలిసి పీవోలు, ఏపీవోలు సమన్వయం సాధించడం ముఖ్యమన్నాను. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన సెల్స్‌లో ఉద్యోగులు సీక్రెట్‌గా ఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఆయన తెలిపారు.

కూటమి నేతల మాటలు నమ్మవద్దు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత
- మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం



కోమటికుంటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత



గోపాలపురం ఎన్నికల ర్యాలీలో ఓటర్లకు అభివాదం చేస్తున్న వనిత

గోపాలపురం: టీడీపీ, జనసేన, బీజేపీలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని, కూటమి పార్టీల నేతల మాటలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని కోమటికుంట, వెదుళ్లకుంట, వాదాలకుంట, గోపాలపురం గ్రామాల్లో సోమవారం ఆమె పార్టీ శ్రేణులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికి కూటమి పేరుతో మీ ముందుకు వస్తున్న ప్రజాప్రతినిధులను నిలదీయాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ ఓట్ల కోసం వస్తున్న నాయకులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధి జగనన్నకే సాధ్యమని, మరలా ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని వనిత అన్నారు. గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం వాదాలకుంట, వెదుళ్లకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆచంట అనసూయ, నాయకులు వెలగా శ్రీరామమూర్తి, గద్దే ఈశ్వరుడు, గడ అమ్మన్నబాబు, పార్టీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు,మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో భారీ ర్యాలీ

ఎన్నికల ప్రచారానికి గోపాలపురం వచ్చిన మంత్రి తానేటి వనితకు సోమవారం సాయంత్రం గోపాలపురంలో ఘన స్వాగతం లభించింది. కూసం రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. గోపాలపురం, కుమ్మరకుంట, ఉప్పరగూడెం, పెద్దగూడెం, బీసీకాలనీలో మంత్రి వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దగూడెంలో ప్రదర్శించిన దాసరి రాజేష్ గిరిజన సంప్రదాయ వేషధారణలో మహిళల కొమ్ము నృత్యం ఆకట్టుకుంది. మంత్రి వనితను ఘనంగా సత్కరించారు. పార్టీ గోపాలపురం పట్టణశాఖ అధ్యక్షుడు ముల్లంగి శ్యామ్ సుందర్‌రెడ్డి, అవుతు బాబు, పోతుల అప్పిరెడ్డి, పడమట సత్యనారాయణ, సర్పంచ్ పైడి శిరీష, వింతా అమరప్రసాద్, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, వింజమూరి సుబ్బారావు తదతరులు పాల్గొన్నారు.

'తలారి'కి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బ్రాహ్మణగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చాగల్లు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు మ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకు మద్దతుగా చాగల్లు మండలంలో పలు చోట్ల ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగించారు. ఎమ్మెల్యేగా తలారి వెంకట్రావును, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. చాగల్లు, ఊనగట్ల, చిక్కాల, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, కలవలపల్లి గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా సాగించారు. ఈ ప్రచారంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- వైఎస్సార్ సీపీ నిడదవోలు అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- నిడదవోలు, తిమ్మరాజుపాలెం, కానూరుల్లో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



నిడదవోలులో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడికి హారతి ఇస్తున్న మహిళలు



కానూరు ప్రచారంలో శ్రీనివాస్‌నాయుడికి గజమాలతో స్వాగతం

నిడదవోలు: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు కోరారు. సోమవారం ఆయన పట్టణంలోని 21, 22, 23 వార్డులతో పాటు మండలంలోని తిమ్మరాజుపాలెంలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తే ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున అనుసరించారు. యువత మోటార్ సైకిల్ ర్యాలీగా ఆయన వెంట నడిచారు. ప్రతి వార్డులో ప్రజలు పూలుజల్లుతూ శ్రీనివాస్‌నాయుడికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలైన సంక్షేమ పథకాల వల్ల నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, దాకే అనిల్‌కుమార్, గుర్రం జేమ్స్, అడపా ఏడుకొండలు, యాళ్ల రామారావు, పడాల రంగారావు, ముప్పిడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

పెరవలి: ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే తాను రాజకీయాల్లో వచ్చానని ఆ ప్రకారమే గత ఐదేళ్లు నిస్వార్థంగా, అవినీతి మరక లేకుండా సేవలు అందించానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని కానూరులో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అడుగడుగునా మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ సంక్షేమం అందాలంటే జగన్‌కు అవకాశం ఇవ్వాలని, దోచుకు తినాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే ఓటి వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొమ్మిశెట్టి రాము, కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు, సొసైటీ అధ్యక్షుడు కరుటూరి భాస్కరరావు, పార్టీ నాయకులు కొమ్మిశెట్టి చిన్ని, తోట సురేష్, అంబటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తించండి

కొవ్వూరు: ఎన్నికల విధులను నిబద్ధత, చిత్తశుద్ధితో నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు కమల్‌కాంత్ సరోచ్ సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణపై పీవోలు, ఏపీవోలకు సోమవారం స్థానిక సుందర సాయి కల్యాణ మండపంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ ముగిసే సమయానికి ఎంత మంది ఓటర్లు క్యూలో ఉంటే వారందరినీ ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- తాళ్లపూడి, కొవ్వూరు మండలాల్లో జోరుగా ప్రచారం



కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు



తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్టలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు ప్రచారం

కొవ్వూరు: ప్రస్తుత ఎన్నికల్లో చంద్రబాబు ఎన్ని పార్టీలతో జత కట్టినా వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. సోమవారం రాత్రి కొవ్వూరు మండలంలోని ధర్మవరం, ఐ.పంగిడి, దేచెర్ల గ్రామాల్లో ప్రజారథంపై ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఎలాంటి వివక్షా చూపకుండా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల లబ్ధిని అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మిమోసపోవద్దని సూచించారు. యువకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్లతో ప్రచారం రథం ముందు ర్యాలీగా సాగారు. జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, నాయకులు ముళ్లపూడి కాశీవిశ్వనాథ్, కందుల సత్యనారాయణ(అబ్బులు), పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, ఎంపీటీసీ సభ్యురాలు జొన్నకూటి రోహిణి కోమలి, కంచుమర్తి బాలశంకరం పంతులు, వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గజ్జరం, తిరుగుడుమెట్ట గ్రామాల్లో..

తాళ్లపూడి: వంటరిగా ఎన్నికలు ఎదుర్కొనే ధైర్యం లేని చంద్రబాబు జనసేన, బీజేపీలతో జట్టు కట్టి కూటమిగా ప్రజలను మోసగించేందుకు వస్తున్నారని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు విమర్శించారు. మండలంలోని గజ్జరం, తిరుగుడుమెట్ట గ్రామాల్లో సోమవారం ఉదయం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావుతో కలిసి ప్రచార రథం పై నుంచి వెంకట్రావు ఓట్లు అభ్యర్థించారు. యువకులు ఉత్సాహంగా ప్రచార రథానికి ముందు భాగాన భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో గజ్జరం, తిరుగుడుమెట్ట సర్పంచులు గండి రాంబాబు, వల్లభశెట్టి గంగా భవాని, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగా పనిచేశారు.. మరో అవకాశం ఇవ్వండి

తండ్రి శ్రీనివాస్‌నాయుడి తరఫున కుమారుడు వరుణ్‌సాయి ప్రచారం



అన్నవరప్పాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు వరుణ్ సాయి

పెరవలి: ఎలాంటి అవినీతి మరకా లేకుండా నిడదవోలు నియోజకవర్గాన్ని తన తండ్రి జి.శ్రీనివాస్‌నాయుడు అభివృద్ధి చేశారని, మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని కుమారుడు జి.వరుణ్‌సాయి ప్రజలను కోరారు. తండ్రికి మద్దతుగా వరుణ్ సాయి సోమవారం మండలంలోని అన్నవరప్పాడు గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్ రావు కుటుంబం గత 30 ఏళ్లుగా ప్రజాసేవకే అంకితం అయ్యిందన్నారు. తన తండ్రి గత ఐదేళ్లుగా కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా ఆదరించారన్నారు. ప్రచారంలో సర్పంచ్ పంతం బాలసుందరి, సొసైటీ అధ్యక్షుడు పంతం నాగేశ్వరరావు వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు పంతం చిన్న, గృహసారథి అధ్యక్షుడు కోటిపల్లి రాంబాబు, పార్టీ నాయకులు యాళ్ళబండి శ్రీనివాస్, యాతం పుల్లయ్య, వేంద్ర కృష్ణమూర్తి, వసంతాడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు విచ్చేసిన మండలి చైర్మన్



కొవ్వూరులో ఎమ్మెల్యే తలారి ఆఫీసుకు విచ్చేసిన కొయ్యే మోషేన్‌రాజు

కొవ్వూరు: శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు సోమవారం సాయంత్రం కొవ్వూరు విచ్చేశారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆయనను మర్యాదపూర్వకం తన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వెంకట్రావు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కంఠమణి రమేష్‌బాబు, తోట రామకృష్ణ, లంకదాసు సముద్రం, తిరుమలరావు, చెట్టే సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

రూ.20 కోట్లతో దేవరపల్లి అభివృద్ధి

ఎంపీపీ కేవీకే దుర్గారావు



దేవరపల్లి: గత ఐదేళ్లల్లో రూ.20 కోట్ల ప్రభుత్వ నిధులతో దేవరపల్లిని అభివృద్ధి చేసినట్టు ఎంపీపీ కుప్పాల వెంకట కనకదుర్గారావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధితో పాటు రూ.130 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసినట్టు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమం గత ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో జరిగిందన్నారు. దీనిపై ఎవరికైనా సందేహం ఉంటే నిరూపించడానికి చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రూ. 3 కోట్ల వ్యయంతో మండల పరిషత్ రోడ్డు, యాదవోలు రోడ్డు నిర్మించినట్టు చెప్పారు. ఇసుక వాగు అభివృద్ధికి రూ.1.10 కోట్లు మంజూరు కాగా, ఈ మొత్తంలో రూ. 20 లక్షల వ్యయంతో వాగుపై వంతెన నిర్మించామన్నారు. మండల పరిషత్ నిధులు రూ.50 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మించామని చెప్పారు. యాదవోలు రోడ్డులో రూ.10 లక్షలతో మంచినీటి బోరు, జలజీవన్ మిషన్ కింద సీబీఎస్ కాలనీలో రూ. 50 లక్షలతో పైపులైన్ నిర్మించామన్నారు. అలాగే రూ. 50 లక్షలతో బుచ్చియపాలెం రోడ్డులో బోరు, పైపులైన్ నిర్మించినట్టు తెలిపారు. గత మూడేళ్లలో సుమారు రూ.2.50 కోట్ల మండల పరిషత్ నిధులను గ్రామాభివృద్ధికి ఖర్చు పెట్టినట్టు వివరించారు. రూ. 30 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, గడప గడపకూ నిధులు రూ.60 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. అలాగే వేంకటేశ్వరస్వామి, శివాలయం చుట్టూ రూ.70 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించినట్టు ఆయన వివరించారు. భవిష్యత్తులో మరో రూ. 200 కోట్లతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఎంపీపీ దుర్గారావు చెప్పారు. గత ప్రభుత్వంలో రూ.15 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్టు టీడీపీ నాయకులు పదేపదే చెబుతున్నారని, ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

ఆరు మద్యం బాటిళ్లతో ఒకరి అరెస్టు

నిడదవోలు: ఎస్ఈబీ జిల్లా అధికారి పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు ఆ శాఖ స్థానిక అధికారులు సోమవారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో దాడులు జరిపారు. ఈ దాడుల్లో మద్యం విక్రయిస్తున్న కాసాని శ్రీనివాస్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు నిడదవోలు ఎస్ఈబీ సీఐ కె.వీరబ్రహ్మం తెలిపారు. ఎస్సై ఆర్. దొరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.